వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

బోథ్, ఆగస్టు 31 : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆర్‌బీఎస్‌కే వైద్యులు స్వప్న, వీణసాగర్ అన్నారు. శనివారం పట్నాపూర్ గ్రామంలోని ఆశ్రమోన్నత పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాములు, ఫార్మాసిస్టు ఓం ప్రకాశ్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

నేరడిగొండ, ఆగస్టు 31 : నేరడిగొండ ఇందిరమ్మ కాలనీలోని హనుమాన్ ఆలయం, మజీద్ వద్ద హైమాస్ట్ లైట్లను శనివారం వీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అంబేకర్ పండరి, నాయకులు సద్దాం, సురేందర్, తిరుపతి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం

ఎదులాపురం, ఆగస్టు 31 : నిత్యావసర ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిత్యావసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 2 నుంచి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు అరుణ్ కుమార్, కుంటాల రాములు పాల్గొన్నారు.

3న మెగా జాబ్ మేళా

ఎదులాపురం, ఆగస్టు 31 : నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆదిలాబాద్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్‌లోని సెంట్రల్ గార్డెన్‌లో సెప్టెంబర్ 3వ తేదీన ఉదయం 10:30 గంటలకు జాబ్‌మేళా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులు, వయసు 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉండాలన్నారు. అభ్యర్థులు తమ వెంట అన్ని ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని సూచించారు.

విద్యార్థులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

తాంసి, ఆగస్టు 31 : సీజనల్ వ్యాధుల నివారణకు విద్యార్థులు జాగ్రత్త వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన అన్నారు. బండల్ నాగాపూర్ గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థికి రక్తపరీక్షలు చేయగా డెంగ్యూ అని తేలింది. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో శనివారం బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, మండల వైద్యాధికారి శ్రావ్య వాణి, వైద్య సిబ్బంది, ప్రిన్సిపాల్ అసుమిత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నేడిగొండ, ఆగస్టు 31 : రోల్‌మామడ గ్రామ సమీపంలో రెండు బైక్‌లు ఢీ కొన్న ఘటనలో పెండూర్ సుదర్శన్ (37) మృతి చెందినట్లు నేరడిగొండ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. యాపల్‌గూడ గ్రామానికి చెందిన పెండూర్ సుదర్శన్ మేస్త్రీ పనికి తన బైక్‌పై వెళ్తుండేవాడు. శుక్రవారం వెళ్లిన సుదర్శన్ ఇంటికి వెళ్లే క్రమంలో సుదర్శన్ బైక్‌ను మరో బైక్ ఢీకొంది. దీంతో సుదర్శన్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికుల సమాచారం మేరకు బంధువులు, కుటుంబ సభ్యులు వచ్చి నిర్మల్ ఏరియా దవాఖానకు అంబులెన్స్‌లో తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. మరో బైక్‌పై ఉన్న వ్యక్తికి కూడా గాయాలైనట్లు సమాచారం. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు

నమస్తే తెలంగాణ CLASSIFIED

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed!
★మేనేజ్‌మెంట్ సీట్...! వాయిదాల్లో తక్కువ ఫీజు. సంప్రదించండి: JN B.Ed కాలేజీ, వేములవాడ. సెల్: 92469 32088. NTK-0000

ADMISSIONS
★Seats available in Engineering, Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874. NT-333107-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

అన్నాభావు సాఠేను ఆదర్శంగా తీసుకోవాలి

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 31 : అన్నాభావు సాఠేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నాభావు సాఠే అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు కాంబ్లే ఉద్దవ్ అన్నారు. శనివారం తాండ్ర గ్రామంలో అన్నాభావు సాఠే 104వ జయంతి ఘనంగా నిర్వహించారు. అన్నాభావు సాఠే విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సల్గర్ రవీందర్, కమిటీ ఉపాధ్యక్షుడు సూర్యకాంత్, తల్వారే పరమేశ్వర్, మోతీవార్ సుధామ్, రాంచందర్, విశ్వనాథ్, రమేశ్, ప్రహ్లాద్, విష్ణు, బాలారాజ్, సచిన్, జ్ఞానోబా, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, ఆగస్టు 31: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో పక్కన అన్నాభావుసాఠే అసోసియేషన్, దళితుల సంఘాల ఆధ్వర్యంలో అన్నాభావుసాఠే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాంబ్లే బాల్‌రాజ్, సునీల్, రాందాస్, మోతేవార్ సంబాజీ, భారత్ పాల్గొన్నారు.

భైంసాటౌన్, ఆగస్టు 31 : లింగి గ్రామంలో అన్నాభావుసాఠే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రామరావుపాటిల్ పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుప్పె గణేశ్, కోఆప్షన్ సభ్యుడు గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: అన్నాభావు సాఠే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కుంటాల, ఆగస్టు 31 : ఓలాలో శనివారం అన్నాభావు సాఠే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో అన్నాభావు సాఠే క్రాంతి సేనఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తమ్ బాలేరావ్, ఉపాధ్యక్షుడు చంద్రభాన్ గణపతి, ఎస్ఐ భాస్కరాచారి, మాజీ కోఆప్షన్ సభ్యుడు హైమద్ పాషా, సినిమా దర్శకుడు కొత్తూరు శంకర్, తాలూకా వైస్ ప్రెసిడెంట్ నమత్కర్ దిగంబర్, అమృత్, పూజారి లక్ష్మణ్, ఏబీఎస్ తాలూకా గైక్వాడ్ సాయినాథ్, ఝరి(బీ) మండల అధ్యక్షుడు సాహెబ్ రావ్ పాల్గొన్నారు.

ముథోల్, ఆగస్టు 31 : చించాల గ్రామంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రావుల గంగారెడ్డి అన్నాభావు సాఠే విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో నాయకులు దమ్మపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజమే

సుజాతను సన్మానిస్తున్న పలువురు

తానూర్, ఆగస్టు 31 : ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని పలువురు అన్నారు. శనివారం తానూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తున్న సుజాత ఉద్యోగ విరమణ పొందడంతో పలువురు ఆమెను పూలమాల శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కార్గిరి సులోచన, అలేఖ్య, గోవర్ధన్, అర్చన, భోజవ్వ, రాజమణి, జయ, రాజలక్ష్మి, సుమలత, స్రవంతి, దేవీదాస్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

సోన్, ఆగస్టు 31: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. శనివారం నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన క్రీడాపోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడల్లో మంచి నైపుణ్య శిక్షణ తీసుకొని క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో బెస్బాల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి గంగాధర్, నిర్వాహకులు గంగాధర్‌గౌడ్, అన్నపూర్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖాతాలో పొదుపు పాటించాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 31: ప్రతి ఒకరూ బ్యాంకుల ఖాతాల్లో తప్పకుండా పొదుపును పాటించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డు ఎఫ్‌ఎల్‌సీ లోక రాంరెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ మెస్రం కోసేరావ్ అన్నారు. శనివారం దుబ్బగూడ గ్రామంలో రైతులతో పాటు మహిళలకు బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు పాల్గొన్నారు.

పిల్లలను పాఠశాలలకు పంపించాలి

నార్నూర్, ఆగస్టు 31 : పిల్లలను పాఠశాలలకు పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని జీసీడీవో మెస్రం ఛాయ అన్నారు. గాదిగూడ మండలం అర్జుని కొలాం శాటిలైట్, అర్జుని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలను శనివారం సందర్శించారు. పాఠశాలల పరిసరాలు, వంట గదులు, తరగతి గదులు పరిశీలించారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయుడు నగేశ్‌బాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాదవ్ నారాయణ్, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.

శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలి

భైంసా, ఆగస్టు 31 : అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శనివారం గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో భైంసా మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, కౌన్సిలర్లు, హిందూ ఉత్సవ సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన సమయంలో గడ్డెన్నవాగు ప్రాజెక్టు వెళ్లేటప్పుడు కరెంట్ తీగలు ఉండడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఎలంటి ఇబ్బందులు కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మల్ చౌరస్తాలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులు నిమజ్జనం సందర్భంగా వైన్ షాపులు మూసి ఉంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, ఆర్డీవో కోమల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్ కుమార్, తహసీల్దార్ ప్రవీణ్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు కాశీనాథ్, సభ్యులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ (జీ), ఆగస్టు 31 : గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ హన్మండ్లు అన్నారు. నర్సాపూర్(జీ)లో ఉత్సవాల నిర్వహణపై ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యుత్ శాఖ, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బేల, ఆగస్టు 31: శాంతియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలని సీఐ సాయినాథ్ పేర్కొన్నారు. శనివారం బేల పోలీస్ స్టేషన్‌లో మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, గణేశ్ ఉత్సవాల నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్ఐ రాధిక, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భైంసా: మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

డీజే అనుమతి లేదు

తాంసి, ఆగస్టు 31: గణేశ్ ఉత్సవాల నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ శివరాం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయా గ్రామాలకు చెందిన గణేశ్ మండపాల నిర్వాహకులతో రాబోయే గణేశ్ ఉత్సవాల నిర్వహణపై శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ మండపాల వద్ద రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనానికి డీజేలకు అనుమతి లేదని నిబంధనలు కాదని ఎవరైనా డీజే పెడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. సమావేశంలో ఏఎస్ఐ కేశవ్, ఆయా గ్రామాల గణేశ్ ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ భవన ఏర్పాటుకు స్థల పరిశీలన

బోథ్, ఆగస్టు 31 : మండల కేంద్రంలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయ భవన ఏర్పాటుకు శనివారం ఎంపీడీవో జీవన్‌రెడ్డి, డీఈఈ ధర్మేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి స్థలాన్ని పరిశీలిం చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్ల గంగాధర్, షేక్ అబుద్ ఉన్నారు.

పత్తి పంట పరిశీలన

ఎదులాపురం, ఆగస్టు 31: ఆదిలాబాద్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో చేపడుతున్న అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగుతో ఉన్న వివిధ కంపెనీల హైబ్రిడ్లను, వాటి గుణగణాలను శనివారం నాగపూర్ డైరెక్టర్ డాక్టర్ వైజీ ప్రసాద్ పరిశీలించారు. అదేవిధంగా ఆస్ట్రేలియాగా చేపడుతున్న యాంత్రికరణతో పత్తి సాగు, పాలిమల్చింగ్ సాగు విధానం తెలిపారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వై ప్రవీణ్‌కుమార్ వ్యవసాయ పరిశోధన స్థానం, హెడ్ డాక్టర్ ఆర్ రాంప్రసాద్, కేవీకే, ఏఆర్‌ఎస్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఎదులాపురం, ఆగస్టు 31 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సుందరయ్యనగర్ అంగన్‌వాడీ టీచర్ రాధ అన్నారు. శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

సోన్, ఆగస్టు 31 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నిర్మల్ జడ్పీ సీఈవో గోవింద్ అన్నారు. శనివారం సోన్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని, అదే విధంగా ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సర్వే

సోన్, ఆగస్టు 31 : కడ్తాల్ గ్రామంలో ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వివరాలపై క్షేత్రస్థాయిలో అధికారులు శనివారం సర్వే నిర్వహించారు. మండలంలోని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వద్దకు వెళ్లి భూములపై సర్వే నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ అర్హత నిర్ణయించేందుకు ఈ సర్వే నిర్వహించామని తెలిపారు.

రైతు రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

సారంగాపూర్, ఆగస్టు 31 : మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు రుణమాఫీ దరఖాస్తులను ఏవో వాకర్ అహ్మద్ స్వీకరించారు. కార్యక్రమంలో ఏఈవోలు సుప్రియ, లక్ష్మి, అరుణ్, భీమేశ్, సారంగాపూర్ మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సురేందర్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

బోథ్, ఆగస్టు 31 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు ప్రధానోపాధ్యాయులు ఆత్రం శంకర్ కమిషన్ సభ్యురాలి దృష్టికి తీసుకువచ్చారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంట వార్డెన్ ప్రియా, ఉపాధ్యాయులు విఠల్, పుష్పలత, నీల, గణేశ్, భీంరావ్ ఉన్నారు.

నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ మహార్‌లకు అవకాశం కల్పించాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 31: జిల్లాలో త్వరలో నియామకాలు చేపట్టే నామినేటెడ్ పదవుల్లో ఎస్సీలోని మహార్ కులానికి చెందిన వారికి అవకాశం కల్పించాలని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్వాగ్ సందీప్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతీశ్, భీం ఆర్మీ మండలాధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తమ్, నాయకులు కాంబ్లే విక్రమ్, రవి, రవికుమార్, కృష్ణ పాల్గొన్నారు.

డ్రై డే పకడ్బందీగా నిర్వహించాలి

కుంటాల, ఆగస్టు 31 : వర్షాకాలపు వ్యాధులు ప్రబలకుండా కట్టడి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, ప్రత్యేకాకారి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ, ఆరోగ్య సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. సమావేశంలో ఎంపీడీవో రహీం, మెడికల్ ఆఫీసర్ ముజాహిద్, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

నార్నూర్, ఆగస్టు 31 : ఆదిలాబాద్ జిల్లా బండగూడకు చెందిన కినక జల్కార్‌దేవి బాలింత వారం రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. మృతురాలికి వారం రోజుల పసి పాప ఉంది. ఈ కుటుంబానికి ఆదుకోవాలని సామాజిక మధ్యమంలో విషయాన్ని గుర్తించిన అభిమన్యు సంఘం అడ్మిన్, సభ్యులు స్పందించారు. రూ.50వేలు జమ చేసి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ నాగోరావ్, ఉపాధ్యాయుడు శేఖర్‌బాబు, జై భారత్ జిల్లా కోఆర్డినేటర్ దీపక్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

నార్నూర్, ఆగస్టు 31 : ప్లాస్టిక్ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని గాదిగూడ మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రావు అన్నారు. లోకారి(కే)లో ఇందిర మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసి స్టీల్ బ్యాంక్‌ను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో రమేశ్, ఎంపీవో సాయిప్రసాద్, ఏపీఎం మాధవి, సీసీలు తుకారాం, నాందేవ్, అంబురావు, సభ్యులు ఉన్నారు.

ఏటీఎంలో చోరీకి యత్నించిన దొంగ అరెస్ట్

ఎదులాపురం, ఆగస్టు 31: ఆదిలాబాద్‌లోని శాంతినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో గురువారం రాత్రి చోరీ యత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయమై ఎస్‌బీఐ అధికారి సత్యనారాయణ పీఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శనివారం బస్టాండ్ సమీపంలో ఏటీఎంలో చోరీకి యత్నించిన నార్నూర్ దుప్పాపూర్ గ్రామానికి చెందిన అంద్రె సునీల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

సర్కిల్ అధికారులతో సమావేశం

ఎదులాపురం, ఆగస్టు 31: విద్యుత్ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఈ జేఆర్ చౌహాన్ అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో విద్యుత్ శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ జేఆర్ చౌహాన్ మాట్లాడుతూ డాటా బేస్ సమాచారం ఏ లోకేషన్‌లో అయితే ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అయ్యే అవకాశం ఉన్న వాటిని తనిఖీ చేసి లోపాలను సవరించాలన్నారు. మరల ఫెయిల్ కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17నుంచి నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో ఎవరైతే అర్హత ఉండి, గృహ జ్యోతి లబ్ధి పొందని వినియోగదారులపై ప్రజాపాలన కార్యక్రమంలో తమ దరఖాస్తులను ఇవ్వడానికి అవగాహన కల్పించాలని తెలిపారు.

ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

బోథ్, ఆగస్టు 31: ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయాలని రాష్ట్ర రైతు సంఘం నాయకులు శనివారం తహసీల్దార్ సుభాష్ చందర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కార్యదర్శి దాస్, భోజన్న పాల్గొన్నారు.

ఆదివాసులపై ఛాంబర్ ఆఫ్‌కామర్స్ చిన్నచూపు

ఎదులాపురం, ఆగస్టు 31 : ఆదివాసులపై అగ్ర కులాలు చిన్నచూపు చూస్తున్నారని ఆదివాసీ భారత్ మహాసభ (ఏబీఎం) రాష్ట్ర అధ్యక్షుడు కినక సురేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రింట్‌మీడియా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్‌లో శుక్రవారం ఛాంబర్ కామర్స్ భవనం ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్, ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానించడం సంతోషమే అన్నారు. కానీ ఆదివాసీ ఎంపీ, ఎమ్మెల్యేలను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు కమల్ కిశోర్ అగ్రవాల్, గండ్రత్ సంతోష్ ఎందుకు ఆహ్వానించ లేదన్నారు. కేవలం ఆదివాసులపై చిన్నచూపు చూస్తున్నారన్నారు. వారి తీరు పట్ల నిరసిస్తూ సంఘాల నాయకులతో చర్చించి జిల్లా బంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దీపక్, కార్యదర్శులు దినేశ్, శేఖర్, మహిళ విభాగం అధ్యక్షురాలు పద్మ ప్రధాన కార్యదర్శి తులసి పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ దవాఖానలపై చర్యలు

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 31 : అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ దవాఖానలపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ జిల్లా వైద్యాధికారి రాజేందర్ అన్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010, నియమ నిబంధనల 2022 ప్రకారం దవాఖానలను నిర్వహించి సేవలందించాలన్నారు. ప్రతి దవాఖానలో సేవల రుసుములను తెలిపే చార్టును ప్రదర్శించాలని దానికి అనుగుణంగా రుసుములు తీసుకోవాలని కోరారు. అన్ని దవాఖానల్లో చికిత్స అందించే వైద్యుల పేర్లు వారి అర్హతలు తెలిపే పత్రాలను ప్రదర్శించాలన్నారు. వైద్యులు మారితే జిల్లా వైద్యాధికారికి సమాచారం అందించాలన్నారు. సమావేశంలో జిల్లా ఉప వైద్యాధికారి ఇద్రిస్, కార్యక్రమ నిర్వహణ అధికారులు నయనారెడ్డి, రాజారమేశ్, శ్రీనివాస్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్, సీనియర్ వైద్యులు చక్రధర్, వైద్యులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

దస్తురాబాద్, ఆగస్టు 31 : ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని దేవునిగూడెం గ్రామంలో రూ.9లక్షల 52 వేల నిధులతో నిర్మిస్తున్న నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సింగరి కిషన్, మాజీ సర్పంచ్ ముష్కే అంజన్న, మండల అధ్యక్షుడు దుర్గం మల్లేశ్, యూత్ అధ్యక్షుడు గుండా నరేశ్, నాయకులు రామడుగు రమేశ్ రావు, సంతపూరి శ్రీనివాస్, రంజిత్, వెంకటేశ్, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.

వృద్ధులు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

ఎదులాపురం, ఆగస్టు 31 : వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధులు వారి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి సబిత అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాలనీలోని వృద్ధాశ్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో వృద్ధులకు ఆరోగ్య సూచనలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌తో కలిసి డీడబ్ల్యూఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూవో సబిత మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే కాలమని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలో వివరించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అతిథులను సమాఖ్య ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ దేవీదాస్ దేశ్‌పాండే, సెయిడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సురేందర్, సునీత, సమాఖ్య ప్రధాన కార్యదర్శి రాంకుల కర్ణి, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కిషన్, రిజియొద్దీన్, శేఖర్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

ఎదులాపురం, ఆగస్టు 31 : ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని ఎల్లవేళలా కాపాడుతూ సంతోషంగా జీవించాలని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందుతున్న అధికారులను వారి కుటుంబ సభ్యుల నడుమ శాలువా, పూల మాలతో సత్కరించి బహుమతి ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులు ఆదిలాబాద్ వన్ టౌన్ ఎస్ఐ రామారావ్, రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహ్మద్ జహీరుద్దీన్ ఉన్నారు. కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, కోశాధికారి గిన్నెల సత్యనారాయణ, చిందం దేవీదాస్, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సన్మానిస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

ఓటరు జాబితాలో సవరణ

ఇంద్రవెల్లి, ఆగస్టు 31: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవో సంజీవరావ్‌తో పాటు సిబ్బంది ఓటరు జాబితాను గ్రామాలతో పాటు వార్డుల వారీగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తయారు చేసిన ఓటరు జాబితాలో కొన్ని మార్పులతో పాటు చేర్పులు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది గంగారాం, శంకర్‌లాల, నారాయణ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

బోథ్, ఆగస్టు 31 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వీలుగా శనివారం బోథ్‌లోని విజ్ఞాన్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, కరస్పాండెంట్ పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం, ఆగస్టు 31: ప్రైవేట్ కంపెనీల్లో వచ్చే ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ కాం ఎక్స్‌ప్రెస్‌లో డెలవరీబాయ్స్ కోసం నిర్వహించిన జాబ్‌మేళాలలో యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కంపెనీ నిబంధనలు, పని విధానం తదితర వాటిని కంపెనీ ప్రతినిధులు వారికి వివరించారు. సర్టిఫికెట్లను పరిశీలించి పలువురిని ఎంపిక చేశారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

భైంసా, ఆగస్టు 31 : బీసీల రిజర్వేషన్లు 23 నుంచి 42 శాతం వరకు పెంచాలని హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్, సంజీవ్‌ను బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముథోల్ నియోజకవర్గంలో ఇలాంటి ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రాజేందర్, లక్ష్మీనారాయణ ఉన్నారు.

అటవీ జంతువు దాడిలో ఆవు మృతి

పెంబి, ఆగస్టు 31: గుర్తు తెలియని అటవీ జంతువు దాడిలో ఆవు మృతి చెందిన ఘటన మండలంలోని చిన్న రాగిదుబ్బ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... చిన్న రాగిదుబ్బ గ్రామానికి చెందిన పెండూర్ సందీప్ శుక్రవారం రాత్రి తన పంట చేనులోని పశువుల పాకలో ఆవును కట్టేశాడు. శనివారం ఉదయం పశువుల పాకకు వెళ్లి చూడగా ఆవు కనిపించలేదు. వెతుకుతుండగా కొంత దూరంలోని ఆవు మృతదేహం కనిపించింది. అటవీ జంతువులే ఆవుపై దాడి చేసి చంపేశాయని బాధితుడు వాపోయాడు. ఎఫ్ఎస్‌వో సుందర్‌ను వివరణ కోరగా ఆవు మృతి మా దృష్టికి రాలేదని తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

కారు ఢీ కొని ఒకరి మృతి

గుడిహత్నూర్, ఆగస్టు 31 : గుడిహత్నూర్ మండలం మాన్కాపూర్ గ్రామ సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాత్లే ప్రభు(45) మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. నార్నూర్ మండలం కంపూర్ గ్రామానికి చెందిన కాత్లే ప్రభు సంవత్సర క్రితం గుడిహత్నూర్ మండలంమాన్కాపూర్ గ్రామంలో ఒకరి వద్ద పాలేరుగా ఉండి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శనివారం ఉదయం కాత్లే ప్రభు బహిర్భూమికని ఆర్ అండ్‌బీ రోడ్డు ప్రక్క నుంచి వెళ్తుండగా ఉట్నూర్ వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు వెనుక నుంచి ఢీ కొంది. తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

ఐఐటీ గాంధీనగర్ శిక్షణ శిబిరంలో ఉపాధ్యాయులు


శిక్షణలో పాల్గొన్న వేదం పాఠశాల ఉపాధ్యాయులు

భైంసా, ఆగస్టు 31: గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని ఐఐటీ గాంధీనగర్‌లో రెండు రోజుల పాటు జరుగుతున్న శిక్షణ శిబిరానికి భైంసాకు చెందిన వేదం పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో ఎన్నో మార్పులు జరుగుతున్నాయని, భవిష్యత్తులో నేటి విద్యార్థులు స్థిర పడాలంటే వారికి సమస్య పరిష్కార దిశగా సృజనాత్మకంగా ఆలోచించే నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. దాని కొరకు బోధన విధానంలో ఎన్నో మార్పులు జరగాలని అందుకు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ బాజిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్లు బ్రహ్మజీ, నరేందర్, సాయినాథ్, దత్తాత్రి పాల్గొన్నారు.

టాక్లీలో కార్డెన్ సర్చ్

బాసర, ఆగస్టు 31 : టాక్లి గ్రామంలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్డెన్ సర్చ్‌ను నిర్వహించినట్లు సీఐ మల్లేశ్ తెలిపారు. గ్రామంలో సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసిమెలసి ఉండాలని, కొత్తవారు ఎవరైనా వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగిన వాహనాలను కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ గణేశ్, సాయికిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

భైంసా, ఆగస్టు, 31: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు ఫిర్దోస్ జబీన్ అన్నారు. భైంసాలోని మున్సిపల్ కార్యాలయంలో ఆశ కార్యకర్తలు, ఆర్పీలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్ కుమార్, డాక్టర్ కమ్లేశ్, ఖలీమొద్దీన్ పాల్గొన్నారు.